24-02-2025
సోమవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
పుటి : 02 | సంచిక : 160 | పేజీలు : 8 | వెల : 4 ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి




# పాక్ పై భారత్ రివేంజ్.. కోహ్లీ సూపర్ సెంచరీ..

- వన్డేల్లో 51వ సెంచరీతో పాకిస్థాన్ పై భారత్ ను గెలిపించిన కోహ్లీ
- వారెవా కింగ్ కోహ్లీ..
- విరాట్ సెంచరీ.. జట్టు విక్టరీ...
- దాయాది పాకిస్థాన్ పై భారత్ దే గెలుపు.

ఛాంపియన్స్ ట్రోఫీలో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ను భారత్ దెబ్బకు దెబ్బకు కొట్టింది. 2017 ఫైనల్లో పాక్ చేతిలో ఓటమికి ఇప్పుడు కసితీరా ప్రతీకారం తీర్చుకుంది. ఆదివారం దుబాయ్ స్టేడియంలో జరిగిన గ్రూప్ఏ మ్యాచ్ లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలిచింది. పాక్ ను ఓడించి ఇంటికి సాగనంపింది. మరోవైపు టీమిండియా సెమీస్ కు దాదాపుగా అర్హత సాధించి నట్లే. కింగ్ విరాట్ కోహ్లీ (100 నాటౌట్) సెన్సేషనల్ ఇన్నింగ్స్ తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొదట పాక్ 241 పరుగులకు ఆలౌటవగా.. ఛేదనలో ఇండియా 4 వికెట్లు కోల్పోయి 42.3 ఓవర్లలో టార్గెట్ రీచ్ అయింది.

**కోహ్లీ అదుర్స్**

పాకిస్థాన్ అంటే చాలు చెలరేగిపోయే కోహ్లీ మరోసారి దాయాది జట్టుకు చుక్కలు చూపించాడు. ఎంతో అందంగా బ్యాటింగ్ చేశాడు. ఛేజింగ్ లో మొనగాడైన కోహ్లీ చక్కగా ఇన్నింగ్స్ నిర్మించాడు. తనదైన శైలిలో కవర్ డ్రైవ్ లతో అలరించాడు. ఆఫ్ స్టంప్ బయట పడ్డ బంతులకు టెంప్ట్ కాలేదు. గొప్ప సంయమనం పాటించాడు. క్రికెటింగ్ షాట్లతో దుబాయ్ స్టేడియాన్ని ఉర్రూతలూగించాడు. అతనికి శ్రేయస్ (56) చక్కగా సహకరించాడు. హాఫ్ సెంచరీతో అలరించాడు.

**సెంచరీపై ఉత్కంఠ**

పాకిస్థాన్ వర్సెస్ భారత్ మ్యాచ్ లో ఛేజింగ్ లో కోహ్లీ, శ్రేయస్ మూడో వికెట్ సెంచరీ (114) భాగస్వామ్యంతో మ్యాచ్ ను తమవైపు తిప్పుకొన్నారు. పాకిస్థాన్ కు ఎలాంటి ఛాన్స్ ఇవ్వలేదు. భారత అభిమానులను ఉర్రూతలూగించారు. హాఫ్ సెంచరీ తర్వాత శ్రేయస్ ఔటైనా.. హార్దిక్ (8) నిలబడకపోయినా కోహ్లీ పని పూర్తి చేశాడు. ఆఖర్లో కోహ్లీ సెంచరీ పూర్తవుతుందా లేదా అనే ఉత్కంఠ రేగింది. కానీ అక్షర్ సహకరించాడు. మరో రెండు పరుగులు చేస్తే భారత్ విక్టరీ.. కానీ విరాట్ 96పై ఉన్నాడు. తర్వాతి బంతికే కోహ్లీ ఫోర్ కొట్టి సెంచరీతో పాటు జట్టుకు విజయాన్ని అందించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో కోహ్లీకి ఇదే ఫస్ట్ హండ్రెడ్. వన్డేల్లో సక్సెస్ ఫుల్ ఛేజింగ్ లో కోహ్లీ సగటు 89.6 కావడం విశేషం. ఛేదనలోనే 24 సెంచరీలు బాదాడు.

# తెలంగాణ అంగన్వాడీల్లో 14,236 ఖాళీలు




- ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్లు
- తెలంగాణ అంగన్వాడీ కేంద్రాల్లో 14,236 ఖాళీలు ఉన్నట్లు శిశు సంక్షేమ శాఖ తెలిపింది. ఈ పోస్టుల భర్తీ నోటిఫికేషన్ పై మంత్రి సీతక్క సంతకం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే జిల్లాల వారీగా నోటిఫికేషన్లు జారీకానున్నాయి.

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో 14,236 పోస్టుల భర్తీకి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. వీటిలో అంగన్వాడీ టీచర్ పోస్టులు 6,399 కాగా, హెల్పర్ పోస్టులు 7,837 ఉన్నాయి. ఈ భారీ నోటిఫికేషన్ పై మంత్రి సీతక్క శనివారం సంతకం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే జిల్లాల వారీగా కలెక్టర్లు ...మిగతాది 2 లో



# కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు ఆహ్వానం

- తెలంగాణలో కొత్త మద్యం బ్రాండులు రానున్నాయి. టీజీబీసీఎల్ రాష్ట్రంలో కొత్త లిక్కర్ బ్రాండ్లను ఆహ్వానించింది. తెలంగాణలో రిజిస్టర్ కానీ కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి ప్రకటన విడుదల చేసింది.

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) రాష్ట్రంలో కొత్త లిక్కర్ బ్రాండ్లను ఆహ్వానించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త కంపెనీల మద్యం బ్రాండ్లకు అనుమతులు ఇవ్వనున్నారు. తెలంగాణలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలు తమ మద్యం బ్రాండ్లను అమ్మకాలు జరుపుకోవడానికి టీజీబీసీఎల్ దరఖాస్తులను ఆహ్వానించింది. టీజీబీసీఎల్ లో రిజిస్టర్ కానీ కొత్త కంపెనీలు ఇతర రాష్ట్రాల్లో నాణ్యత ప్రమాణాలతో మద్యం అమ్మకాలు చేస్తున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. మద్యం అమ్మకాలపై ఎలాంటి ఆరోపణలు లేవని నిర్ధారణ సర్టిఫికేట్ ను దరఖాస్తుతో జతపరచాలని టీజీబీసీఎల్ కోరింది. తెలంగాణలో పలు కొత్త కంపెనీలు ...మిగతాది 2 లో

# యాదగిరిగుట్టలో... స్వామి వారికి ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని గోపురాన్ని స్వామివారికి అంకితం చేశారు. ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు నిర్ణయించిన సుమూర్తాన మహా కుంభాభిషేక సంప్రోక్షణ జరిగింది. వానమామలై మఠం పీఠాధిపతులు రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పూజాది కార్యక్రమాల మధ్య ముఖ్యమంత్రి గారు బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. అంగరంగ వైభవంగా సాగిన ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# నేటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు



**జయభేరి, అమరావతి:**

నేటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ఉంటుంది. గవర్నర్ ప్రసంగం తర్వాత బిఏసీ సమావేశంలో సభ నిర్వహణ తేదీలపై చర్చించి నిర్ణయించనున్నారు. తొలిరోజు సమావేశాలకు వైసీపీ అధ్యక్షుడు కూడా హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం సభ ప్రారంభమైన తర్వాత ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఆ తర్వాత సభ వాయిదా పడుతుంది. ఆ తర్వాత బిఏసీ సమావేశంలో సమావేశాల నిర్వహణపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. సోమ, మంగళవారాల్లో అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. బుధవారం మహా శివరాత్రి కావడంతో అసెంబ్లీ జరగదు. 27వ తేదీ శాసన మండలి ఎన్నికలు జరగనున్నాయి. దీంతో 26,27 తేదీల్లో సభ జరగదు. ఆ తర్వాత సమావేశాల షెడ్యూల్ ఖరారు కావాల్సి ఉంది. అసెంబ్లీ ప్రాంగణంలో రాకపోకలు, ప్రవేశాలపై నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేయాలని నిర్ణయించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక పాస్ లు జారీ చేశారు. ...మిగతాది 2 లో

# అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు




**జయభేరి, అమరావతి:**

అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం దిశగా మరో ముందడుగు పడింది. దీనికోసం భూసేకరణ అధికారులుగా 5 జిల్లాలకు ఐదుగురు సంయుక్త కలెక్టర్లను ప్రభుత్వం నియమించింది. ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ఏలూరు జిల్లాల్లోని 23 మండలాల్లో.. 121 గ్రామాల మీదుగా ఓఆర్ఆర్ వెళ్లనుంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి మరో కీలక అప్‌డేట్ వచ్చింది. అమరావతి చుట్టుపక్కల 5 జిల్లాల్లో ఓఆర్ఆర్‌ను నిర్మించనున్నారు. దీని మొత్తం పొడవు 189.9 కిలోమీటర్లు ఉండనుంది. కోల్‌కతా చెన్నై జాతీయ రహదారి నుంచి ఓఆర్ఆర్‌కి దక్షిణం, తూర్పు దిశల మధ్యలో రెండు అనుసంధాన రహదారులను నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన 8 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి 189.9 కిలోమీటర్లకు ఇటీవల ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలిపింది. విజయవాడ ...మిగతాది 2 లో



# ఎయిర్ పోర్టు నుంచి 40 నిమిషాలలో ఫ్యూచర్ సిటీకి

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంది. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఎయిర్ పోర్ట్ మెట్రో కారిడార్ లో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ల వరుసలో నాలుగో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది. కాలుష్యరహిత గ్రీన్ సిటీగా ప్రపంచంలోని అద్భుత నగరాల సరసన చేరాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇందులో ...మిగతాది 2 లో

# అంతు పట్టని దళపతి వ్యూహం

...మిగతాది 2 లో

▸▸ మొదటిపేజీ తరువాయి

## అంగన్వాడీల్లో 14,236 ఖాళీలు

ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయనున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో భారీగా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు నాణ్యమైన పౌష్టికాహారం, చిన్నపిల్లకు ప్రీప్రైమరీ విద్యను అందించేందుకు అంగన్వాడీ టీచర్, సహాయకుల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో మొత్తం 35,700 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌తో పాటు హెల్పర్ ఉంటారు. అంగన్వాడీ కేంద్రాల్లో భారీగా ఖాళీలు ఏర్పడ్డాయి. గతంలో ఈ పోస్టులకు ఎంపికైన వారిలో పలువురు రాజీనామా చేయడం, కొందరు సూపర్‌వైజర్లుగా ప్రమోషన్ పొందడంతో అంగన్వాడీల్లో సిబ్బంది కొరత ఏర్పడింది. దీంతో పాటు 65 ఏళ్ల వయసు నిండినవారు రిటైర్డ్ అయ్యారు. రాష్ట్రంలో 65 ఏళ్ల వయసు దాటినా ఇంకా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు 3,914 మంది ఉన్నారు. గతంలో అంగన్వాడీ టీచర్ పోస్టులకు కనీసం పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలనే నిబంధన ఉండేది. అయితే కేంద్ర ప్రభుత్వ నూతన మార్గదర్శకాల ప్రకారం.. టీచర్‌తో పాటు హెల్పర్లు కనీసం ఇంటర్ పాసై ఉండాలి.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి వయోపరిమితి 18 నుంచి 35 ఏళ్లు. కేంద్ర ప్రభుత్వ నూతన మార్గదర్శకాల ప్రకారం అంగన్వాడీ టీచర్ల పోస్టుల్లో 50 శాతం హెల్పర్లకు కేటాయించాలి. దీంతో ప్రస్తుతం పనిచేస్తున్న హెల్పర్లు టీచర్లుగా ప్రమోషన్ పొందాలి. కానీ ఇలా పదోన్నతి పొందేందుకు చాలా మందికి విద్యార్హతలు లేవు. ఇంటర్ పాసైన హెల్పర్లు 567 మంది మాత్రమే ఉన్నట్లు రాష్ట్ర శిశు సంక్షేమశాఖ గుర్తించింది. వీరందరికీ పదోన్నతులు కల్పించనున్నారు.

అంగన్వాడీల్లో ఖాళీల వివరాలు... అంగన్వాడీ టీచర్లు 1,918, అంగన్వాడీ హెల్పర్లు 7,837, రిటైర్మెంట్ చేయనున్నవారు 3,914, టీచర్లుగా ప్రమోట్ అయ్యే హెల్పర్లు567, మొత్తం ఖాళీలు 14,236.

## మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు

తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి టీజీబీసీఎల్ కొందరికి అనుమతులు ఇచ్చింది. కానీ కొత్త కంపెనీలపై పలు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్ల ఆహ్వానానికి కొత్త విధానానికి ప్రభుత్వం నాంది పలికింది. కొత్త దరఖాస్తులను ఆహ్వానించే ముందు బహిరంగ ప్రకటన ఇవ్వాలని ప్రభుత్వం టీజీబీసీఎల్ లకు నిర్దేశించింది. దీంతో టీజీబీసీఎల్ తెలంగాణలో రిజిస్టర్ కానీ కొత్త సప్లయర్స్ నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి ప్రకటన జారీ చేసింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను పది రోజులపాటు ఆన్లైన్లో పెట్టాలని నిర్ణయం తీసుకుంది. దరఖాస్తులపై వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోనుంది. టీజీబీసీఎల్ లో రిజిస్టర్ అయ్యి సరఫరా చేస్తున్న సప్లయర్స్ మాత్రం ప్రస్తుతం ఉన్న పద్ధతిలోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ కొత్త మద్యం బ్రాండ్లపై నిర్ణయం తీసుకోనున్నాకని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

**మూడ్రోజుల వైన్స్ బంద్**

రాష్ట్రంలో మూడు రోజుల పాటు లిక్కర్ దుకాణాలు బంద్ కానున్నాయి. పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని సగానికిపైగా జిల్లాల్లో ఈ నిర్ణయం అమల్లో ఉండనుంది. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో కూడా లిక్కర్ షాపులు క్లోజ్ కానున్నాయి. రాష్ట్రంలోని ఉమ్మడి మెదక్‌నిజామాబాద్‌ఆదిలాబాద్‌కరీంనగర్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మంవరంగల్ నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి కూడా ఎలక్షన్ జరగనుంది. దాదాపు ఎన్నికల ప్రచారం కూడా పూర్తి కావొచ్చింది. ఫిబ్రవరి 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుంది.

## ఎయిర్ పోర్టు నుంచి 40 నిమిషాలలో ఫ్యూచర్ సిటీకి

భాగంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఫ్యూచర్ సిటీకి అనువుగా గ్రీన్ కారిడార్లను అభివృద్ధి చేసి, అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి త్వరితగతిన ఫ్యూచర్ సిటీకి చేరుకునే ప్రణాళిక ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

దాదాపు పదిహేను వేల ఎకరాలలో విస్తరించనున్న ఫ్యూచర్ సిటీ కాలుష్యరహిత నగరంగా రూపొందించడంలో, దానికి అంతర్జాతీయ స్థాయి ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మెట్రో రైలుతో ఈ గ్రీన్ కారిడార్ ప్రముఖ పాత్ర వహిస్తుందని హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఎయిర్ పోర్ట్ నుంచి మీర్ ఖాన్ పేట్ లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారీకై జరుగుతున్న సర్వే పనులను మెట్రో ఎండీ క్షేత్రస్థాయి పర్యటనలో పరిశీలించి అనేక సూచనలు చేశారు.

కొంగర కలాన్ దాటిన తరువాత ప్రస్తుతం రోడ్ లేకపోవడం వల్ల కాలినడకన కొండలు, గుట్టలు దాటుకొని పర్యటన జరిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుందని, ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుంచి మొదలై, కొత్తగా నిర్మించే మెట్రో రైల్ డిపో పక్క నుంచి ఎయిర్ పోర్టు సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్ పల్లి రోడ్డు గుండా 5 కిలోమీటర్లు ముందుకు సాగాక పెద్ద గొల్కోండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ కు చేరుతుందని మెట్రో ఎండీ తెలిపారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా అక్కడ బహదూర్ గుడాలో ఉన్న దాదాపు 1000 నుంచి 1500 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు బహదూర్ గుడా, పెద్ద గోల్కొండలలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.

పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుంచి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల్ ఎగ్జిట్ వరకు దాదాపు 14 కిలోమీటర్ల పొడవున ఈ మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్ మెట్రో మార్గంగా ఓఆర్ఆర్ లో మెట్రో రైల్ కి కేటాయించిన భాగంలో తక్కువ ఎత్తులో నిర్మిస్తామని ఆయన తెలిపారు. రావిర్యాల్ ఎగ్జిట్ నుంచి ఇప్పటికే నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు దాదాపు 22 కిలోమీటర్లు కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగుడా, మీర్ ఖాన్ పేట్ వరకు హెచ్ఎండీఏ 100 మీటర్లు ( 328 అడుగులు) వెడల్పున నిర్మించే గ్రీన్ ఫీల్డ్ రహదారి మధ్యలో 22 మీటర్లు (72 అడుగులు) మెట్రో రైల్ కి కేటాయించామన్నారు. ఈ రోడ్ మధ్య స్థలంలో మెట్రో రైల్ కారిడార్ 'ఎట్ గ్రేడ్'మెట్రోగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ విశాల మైన రోడ్ మధ్యలో అదే లెవెల్ లో మెట్రో రైల్ ఉంటే దానికి ఇరువైపులా మూడు లేన్ల ప్రధాన రహదారి ఉంటుందని, మెట్రోను, ప్రధాన రహదారిని విభజిస్తూ ఆకర్షణీయమైన చెట్లను, గ్రీనరీని అభివృద్ధి చేస్తామని, ప్రధాన రహదారికి ఇరువైపులా రెండు సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

తన గత అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఓఆర్ఆర్ నిర్మిస్తున్నప్పుడు ఓఆర్ఆర్ లో అంతర్భాగంగా భవిష్యత్ లో నిర్మించే మెట్రోకి తగినంత స్థలాన్ని కేటాయించాలన్న అప్పటి తన ప్రతిపాదనను వైఎస్ఆర్ అంగీకరించి ఓఆర్ఆర్ లో 20 మీటర్లు మెట్రోకి కేటాయించారని మెట్రో ఎండీ తెలిపారు. అప్పట్లో అనేక మంది ఓఆర్ఆర్, మెట్రో వంటి బృహత్ ప్రణాళికలు కేవలం కాగితలకే పరిమితమవుతాయని, అవి ఆచరణ సాధ్యం కాదని అపహాస్యం చేసినా, ఇవాళ ఓఆర్ఆర్, మెట్రో రెండూ కూడా కార్యరూపం దాల్చాయని ఆయన చెప్పారు.

వీటివల్ల హైదరాబాద్ ఒక అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెంది, ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలను, పెట్టుబడులను ఆకర్షిస్తోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పెద్ద ఎత్తున అమలు చేస్తున్న మౌలిక వసతుల ప్రాజెక్టులతో హైదరాబాద్ కు మరింత ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మెట్రో ఎండీ అన్నారు. ప్రపంచంలో ప్రప్రథమంగా 22 వేల కోట్ల రూపాయలతో మెట్రో మొదటి దశను 69 కిలోమీటర్ల మేర పీపీపీ పద్ధతిన విజయవంతంగా పూర్తి చేసామో, అదే విధంగా ఈ ప్రణాళికలను కూడా సీఎం రేవంత్ రెడ్డి దార్శనికతతో కార్యరూపం దాల్చేలా హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, మెట్రో రైల్ సంస్థలు సంయుక్తంగా కృషి చేస్తాయని అన్నారు. నార్త్ సిటీలోని మేడ్చల్, శామీర్ పేట్ కారిడార్లతో పాటు, ఈ ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్ డీపీఆర్ కూడా ఈ మార్చి నెలాఖరుకు పూర్తి చేసి, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వానికి వీటిని సమర్పిస్తామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

# అంతు పట్టని దళపతి వ్యూహం

## ఆత్మ స్తుతి, పరనింద

**నెలల లాంగ్ రెస్ట్ తర్వాత గులాబీ బాస్ జనంలోకి వచ్చారు. పార్టీ ఆఫీస్ లో మీటింగ్ పెట్టారు. ఇంత చేసి భవిష్యత్ పై దిశానిర్దేశం చేస్తారని చాలా మంది గులాబీ లీడర్లు అనుకున్నారు. కానీ కేసీఆర్ మాత్రం తెలంగాణ ఉద్యమ చరిత్ర – బీఆర్ఎస్ పాత్రపై గంటలు గంటలు మాట్లాడారు. మళ్లీ సెంటిమెంట్ రగిల్చి లాభపడే ఉద్దేశమే తప్ప.. భవిష్యత్ లో ఏం చేద్దాం.. ఎలా ముందుకెళ్దాం అన్న పాయింట్లు లేకుండా పోయాయన్న వాదన వినిపిస్తోంది.**



**✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 23:**

ఆత్మ స్తుతి, పరనింద ఇదేనా గులాబీ బాస్ కొత్త సందేశం?మరోసారి తెలంగాణ ఉద్యమ చరిత్ర, అందులో కేసీఆర్ పాత్ర, సెంటిమెంట్ చుట్టూనే మ్యాటర్ మొత్తం తిప్పారు. పార్టీ నేతలతో మాట్లాడిన స్పీచ్ లో ఎక్కువ దానికే కేటాయించారు. ఎక్కడైనా చేసిన పని గెలిపిస్తుంది. నిలబెడుతుంది. ఇంకా ఎన్నాళ్లు సెంటిమెంట్ ను పట్టుకుంటారన్న విమర్శలను ప్రత్యర్థులు వినిపిస్తున్నారు. ఇంత చేసి గత పదేళ్లలో ఉద్యమకారులకు కేసీఆర్ ఏపాటి గౌరవం ఇచ్చారన్న ప్రశ్నలు వచ్చి పడుతున్నాయ్.రాకరాక జనంలోకి వచ్చి పార్టీని ఎలా జనంలోకి తీసుకెళ్లాలన్న విషయంపై దిశానిర్దేశం చేసుకోవాలి. కానీ విస్తృతస్థాయి మీటింగ్ లో అలా జరగలేదు. ఏదో అనుకుని ఇంకేదో చెప్పారా.. అన్న టాక్ ఇంటర్నల్ గా నడుస్తోంది. తమ పాలన భేష్, కాంగ్రెస్ పాలన బేకార్ అన్నట్లుగా మాట్లాడారు. అన్ని రంగాలు పడకేశాయన్నారు. అన్ని వర్గాల వారు రోడ్డున పడ్డారన్నారు. ప్రతిపక్ష నేతగా ఇవన్నీ రొటీన్ డైలాగ్స్. అయితే కొంత వరకైనా కనెక్ట్ అయ్యేలా ఉండాలి కదా అన్న పాయింట్ ను ప్రత్యర్థులు వినిపిస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఏ పొజిషన్ లో ఉంది అన్నది కేసీఆర్ చూసుకోవడం లేదా అన్న పాయింట్ కూడా చర్చకు వస్తోంది.

నడిపించే నాయకుడు జనానికి దూరంగా.. ఉంటే నష్టం ఎవరికి అన్నది కూడా ఆలోచించడం లేదా అంటున్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి వచ్చి.. ప్రభుత్వం ఏవైనా తప్పులు చేస్తే నిలదీయడం, ఎండగట్టడం, సలహాలు ఇవ్వడం వంటివి కూడా చేయకపోతే ఎలా అన్న పాయింట్ కూడా తెరపైకి వస్తోంది. అంతెందుకు కులగణనలో పాల్గొనకుండా తిరిగి ఆ సర్వేపైనే విమర్శలు చేయడం.. ఇవన్నీ జనం అబ్జర్వ్ చేసే అంశాలే. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ మరింతగా పడిపోయింది. తమకు తెలంగాణలో తిరుగే లేదు అనుకున్న గులాబీ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన సీట్లు సున్నా. ఇది ఎవరూ ఊహించలేదు. అయితే రాష్ట్రంలోనే ఓడారు.. ఇక ఎంపీ సీట్లు గెలిపించడం ఎందుకని జనం దూరం పెట్టేశారు.

ఇప్పుడు ఏకంగా ఆదిలాబాద్‌నిజామాబాద్‌కరీంనగర్‌మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి వరుసగా పోటీ పెట్టకపోవడం కూడా వేరే సిగ్నల్స్ ను పార్టీ శ్రేణుల్లోకి, జనంలోకి తీసుకెళ్తోందిఅంతెందుకు ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిధిలోనే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇలా సొంతంగా ప్రాతినిధ్యం వహించే చోట కూడా అభ్యర్థిని పెట్టి తమ స్టామినా ఏ పొజిషన్ లో ఉందో చూసుకోవాల్సిన టైంలో అస్త్ర సన్యాసం ఏంటన్న ప్రశ్నలకు కూడా తాజా మీటింగ్ లో జవాబు రాకుండా పోయింది. బీఆర్ఎస్ టిక్కెట్ వస్తుందని నమ్ముకున్న రవీందర్ సింగ్ లాంటి లీడర్లు.. ఇండిపెండెంట్ గా నామినేషన్లు వేసుకున్నారు. ఇదేనా గులాబీ బాస్ తమ లీడర్లు, క్యాడర్ కు ఇచ్చుకునే సందేశం?సో తిరిగి పుంజుకున్నాం.. జనంలోనే ఉన్నాం.. అని చెప్పుకోవాల్సిన పోటీలో దూరం ఉండడం గులాబీ పార్టీకి చాలా నష్టం చేసే అంశం.

> **ఎమ్మెల్యేలు పార్టీ మారిన చోట్ల బైపోల్స్ రావడం ఖాయమే అంటున్నారు కేసీఆర్. బైపోల్స్ కు పోటీ చేసే ఉత్సాహం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లేదా.. ధైర్యం చాలట్లేదా.. గతంలో బలం ఉన్నా ప్రత్యర్థి పార్టీల నుంచి ఎమ్మెల్యేలను ఎందుకు లాగేశారన్న ప్రశ్నలకు జవాబులు లేవు.పార్టీ పని అయిపోయిందని సొంత పార్టీ వాళ్లే ప్రచారం చేయడంతోనే పది మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోయారని కేసీఆర్ మీటింగ్ లో అన్నారు. కానీ అక్కడ జరిగింది నిజంగా అదే ఫ్యాక్టరా.. అంటే కాదన్న జవాబు వస్తోంది.**

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఫాంహౌజ్ సీఎం అన్న ప్రచారం జరిగి అది ఓటమికి దారి తీసింది. ఇప్పుడు కూడా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధ్యక్షుడిగా ముందుండి నడపాల్సిన టైంలో ఏకంగా 7 నెలల గ్యాప్ తర్వాత ఫాంహౌజ్ నుంచి బయటకు వచ్చారు.

ఇలా జరిగితే క్యాడర్ లో జోష్ పెరిగేదెలా.. లీడర్లలో ఉత్సాహం వచ్చేదెలా అన్నది గులాబీ పార్టీలో ఇంటర్నల్ గా జరుగుతున్న డిబేట్. పనిలో పనిగా కాంగ్రెస్ నేతలు కూడా కేసీఆర్ సీజనల్ పొలిటీషియన్ అంటూ, ఆయన ఫాంహౌజ్ లో పర్మినెంట్ గా రెస్ట్ తీసుకుంటేనే బెటర్ అని కౌంటర్లు కూడా ఇస్తున్నారు.అయిపోయిందనుకున్న పార్టీలు లేచాయి.

లేచిన పార్టీలు పడిపోయిన సందర్భాలు చరిత్రలో ఉన్నాయి. అయితే తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ స్పేస్ ను బీజేపీ క్రమంగా ఆక్రమిస్తూ వస్తోంది. ఇది ఆ పార్టీకి అన్నిటికంటే పెద్ద సవాల్. అలాంటి విషయాలపై దిశానిర్దేశాలు లేకుండా పోవడమే పెద్ద మైనస్ అన్న టాక్ ఆ పార్టీలోనే వినిపిస్తోంది.కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 ఎంపీ సీట్లున్నా నిధులు తేలేదన్నారు కేసీఆర్. మరి అదే అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లి.. ఎన్నిసార్లు ప్రధానిని కలిశారన్న పాయింట్ వినిపిస్తోంది. అటు కృష్ణా జలాలను కాపాడుకోవడం తెలియట్లేదన్నారు. మరి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సంగమేశ్వరం పనులు జరుగుతుంటే ఏం చేశారన్న ప్రశ్న తెరపైకి వస్తోంది.

ఎమ్మెల్యేలు పార్టీ మారిన చోట్ల బైపోల్స్ రావడం ఖాయమే అంటున్నారు కేసీఆర్. బైపోల్స్ కు పోటీ చేసే ఉత్సాహం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లేదా.. ధైర్యం చాలట్లేదా.. గతంలో బలం ఉన్నా ప్రత్యర్థి పార్టీల నుంచి ఎమ్మెల్యేలను ఎందుకు లాగేశారన్న ప్రశ్నలకు జవాబులు లేవు.పార్టీ పని అయిపోయిందని సొంత పార్టీ వాళ్లే ప్రచారం చేయడంతోనే పది మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోయారని కేసీఆర్ మీటింగ్ లో అన్నారు. కానీ అక్కడ జరిగింది నిజంగా అదే ఫ్యాక్టరా.. అంటే కాదన్న జవాబు వస్తోంది. మరోవైపు కేసీఆర్ పవర్ లో ఉన్నప్పుడు కేంద్రంతో అంటీ ముట్టనట్లు ఉండడం, ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినా కనీసం వెళ్లి కలవకపోవడం, అలక పాన్పు ఎక్కడం, ఎడమొహం పెడమొహం అన్నట్లుగా డీల్ చేయడం ఇవన్నీ జరిగాయి. కేంద్రంతో గట్టిగా కొట్లాడలేదు.. అడగాల్సినవి అడగలేదు. ఫాలోఅప్ చేయాల్సినవి చేయలేదు.. మరి వచ్చేవి ఎలా వస్తాయన్న ప్రశ్నలకు జవాబు లేకుండా పోయింది. ఇంత చేసి తాజా విస్తృతస్థాయి మీటింగ్ లో గులాబీ బాస్ బీజేపీపై ఒక్క మాట కూడా మాట్లాడలేదంటున్నారు. ఇంతకు ముందు కూడా బీజేపీని పెద్దగా టార్గెట్ చేయడం లేదు. బీజేపీ ఇప్పుడు బీఆర్ఎస్ కు డేంజర్ గా మారింది. బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ బీజేపీకే వెళ్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లోనే ఇది క్లారిఫై అయింది. అలాంటప్పుడు బీజేపీ విషయంలో సాఫ్ట్ గా ఉంటే ఇంకా సమస్యలు ఎదురవుతాయి. కానీ కేసీఆర్ మాత్రం బీజేపీని టార్గెట్ చేసే పరిస్థితిలో కూడా లేరంటున్నారు.

అంతెందుకు ఉత్తర తెలంగాణ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ పెట్టకుండా బీజేపీకి పరోక్షంగా సపోర్ట్ ఇస్తున్నారన్నది కాంగ్రెస్ నేతల విమర్శ. ఇలా ఎన్ని కౌంటర్లు పడ్డా.., మాట మాత్రం మాట్లాడడం లేదు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో వరుస ఓటములతో పార్టీ లీడర్స్, క్యాడర్ అంతా నైరాశ్యంలో ఉండడంతోనే ఎమ్మెల్సీకి పోటీ పెట్టడం లేదని ఓవైపు గులాబీ లీడర్లు చెబుతుంటే.. ఉప ఎన్నికలకు రెడీ అవ్వాలని, స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదామని కేసీఆర్ ఎలా చెబుతారన్న ప్రశ్నలకు మాత్రం జవాబు ఇవ్వలేని పరిస్థితి. పరిస్థితి చూస్తుంటే.. పోటీ చేయకపోయినా పర్వాలేదు.. ఓడినా పర్వాలేదు.. కానీ అధికార పార్టీ మాత్రం గెలవొద్దు ఇప్పుడు గులాబీ నాయకత్వం ఇదే కాన్సెప్ట్ తో పని చేస్తోందా అన్న డౌట్లు కూడా వస్తున్నాయి. సో ఫైనల్ గా కేసీఆర్ రాజకీయ వ్యూహాలను తక్కువ అంచనా వేయడానికి లేదు. అలాగని సీరియస్ గా తీసుకోవాల్సిన పని కూడా లేదన్నది ప్రత్యర్థుల మాటే. ఎందుకంటే ఆ వ్యూహాలకు కాలం చెల్లిపోయిందంటున్నారు. ఎన్ని చేసినా కథ మారదని గుర్తు చేస్తున్నారు. అయినా ఆశ ఉంటుంది కదా...

## అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు

తూర్పు బైపాస్ అవసరం లేదని తేల్చేసింది. దానికి ప్రత్యామ్నాయంగా రెండు లింక్ రోడ్ల నిర్మాణానికి అవకాశం కల్పించింది.

హైదరాబాద్‌లో గచ్చిబౌలి వైపు నుంచి ఓఆర్ఆర్‌కి అనుసంధానం ఉన్నట్లే.. చెన్నై కోల్‌కతా జాతీయ రహదారిలో విజయవాడ బైపాస్ మొదలయ్యే కాజా నుంచి తెనాలి సమీపంలోని నందివెలుగు వరకు 17 కి.మీ మేర ఆరు వరుసల అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు.

దీని కోసం మూడు ఎలైన్‌మెంట్లను ఎన్‌హెచ్ఏఐ సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. గుంటూరు బైపాస్‌లో బుడంపాడు నుంచి నారాకోడూరు వద్ద ఓఆర్ఆర్ వరకు నాలుగు వరుసలుగా రహదారిని విస్తరిస్తరించనున్నారు. దీనికి సంబంధించి మూడు ఎలైన్‌మెంట్లను సిద్ధం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు 5 జిల్లాల పరిధిలో 3 మండలాల్లోని 121 గ్రామాల మీదుగా వెళ్లనుంది.

కృష్ణా జిల్లాలో.. బాపులపాడు మండలంలోని బండారుగూడెం, అంపాపురం, గన్నవరం మండలంలోని సగ్గురు ఆమని, బల్లిపర్రు, బుతుమిల్లిపాడు, ఉంగుటూరు మండలంలోని పెద్దఅవుటపల్లి, ఆత్కూరు, పొట్టిపాడు, తేలప్రోలు, వెలినూతల, వెల్దిపాడు, తరిగొప్పుల, వేంపాడు, బొకినాల, మానికొండ, కంకిపాడు మండలంలోని మారేడుమాక, కోలవెన్ను, ప్రొద్దుటూరు, కొణతనపాడు, దావులూరు, చలివేంద్రపాలెం, నెప్పల్లె, కుందేరు, తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు, చినపులిపాక, బొడ్డపాడు, నార్త్ వల్లూరు, సౌత్ వల్లూరు గుండా ఓఆర్ఆర్ వెళ్లనుంది.

ఎన్టీఆర్ జిల్లాలో.. కంచికచర్ల మండలంలోని కంచికచర్ల, పెరెకలపాడు, గొట్టుముక్కల, మున్నలూరు, మొగులూరు, కునికినపాడు, వీరులపాడు మండలంలోని పొన్నవరం, జగన్నాథపురం, జుజ్జూరు, చెన్నారావుపాలెం, తిమ్మాపురం, గూడెం మాధవరం, అల్లూరు, నరసింహారావుపాలెం, జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, కుంటముక్కల, దుగ్గిరాలపాడు, పెట్రంపాడు, గంగినేనిపాలెం, నందిగామ, కోడూరు, మైలవరం మండలంలోని మైలవరం, పొందుగుల, గణపవరం మీదుగా రింగ్ రోడ్డును నిర్మించనున్నారు.

ఏలూరు జిల్లాలో.. ఆగిరిపల్లి మండలంలోని బొద్దనపల్లె, గరికపాటివారి కండ్రిక, పిన్నమరెడ్డిపల్లి, నుగొండపల్లి, ఆగిరిపల్లి, చొప్పరమెట్ల, నరసింగపాలెం, సగ్గూరు, కృష్ణవరం, సురవరం, కల్లటూరు మీదుగా ఓఆర్ఆర్ నిర్మాణం జరగనుంది.

గుంటూరు జిల్లాలో.. మంగళగిరి మండలంలోని కాజా, చినకాకాని, తాడికొండ మండలంలోని పాములపాడు, రావెల, మేడికొండూరు మండలంలోని సిరిపురం, వరగాని, మందపాడు, మంగళగిరిపాడు, డోకిపర్రు, విశదల, పేరేచర్ల, వెలవర్తిపాడు, మేడికొండూరు, పెదకాకాని మండలంలోని నంబూరు, దేవరాయబొట్లపాలెం, అనుమర్లపూడి, దుగ్గిరాల మండలంలోని చిలువూరు, కంఠంరాజు కొండూరు, ఈమని, చింతలపూడి, పెనుమూలి, కొల్లిపర మండలంలోని వల్లభాపురం, మున్నంగి, దంతలూరు, కుంచవరం, అత్తోట, తెనాలి మండలంలోని కొలకలూరు, నందివెలుగు, గుడివాడ, అంగలకుదురు, కఠేవరం, సంగం జాగర్లమూడి, చేబ్రోలు మండలంలోని గొడవర్రు, నారాకోడూరు, వేజెండ్ల, సుద్దపల్లి, శేకూరు, వట్టిచెరుకూరు మండలంలోని కొర్నెపాడు, అనంతవరప్పాడు, చమళ్లమూడి, కుర్నూతల, గుంటూరు తూర్పు మండలంలోని ఏటుకూరు, గుంటూరు, బుడంపాడు, గుంటూరు పశ్చిమ మండలంలోని పొత్తూరు, అంకిరెడ్డిపాలెం మీదుగా ఓఆర్ఆర్ వెళ్లనుంది.

ఇక పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని లింగాపురం, ధరణికోట, దిడుగు, నెమలికల్లు, పెదకూరపాడు మండలంలోని ముస్సాపురం, పాటిబండ్ల, జలాల్‌పురం, కంభంపాడు, తాళ్లూరు, లింగంగుంట్ల, కాశిపాడు గ్రామాల మీదుగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించనున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో భూముల ధరలు భారీగా పెరుగుతాయని రియల్టర్లు చెబుతున్నారు.

## బడ్జెట్ సమావేశాలు

మీడియా, విజిటర్లు, పోలీసు సిబ్బందికి ప్రత్యేక పాస్ లు జారీ. భద్రతా కారణాల రీత్యా పాస్ లు ఉన్నవారికే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతిస్తారు. అసెంబ్లీ, మండలిలో వేర్వేరు ప్రాంతాలకు వెళ్లేలా వివిధ కలర్ కోడ్ లతో పాస్ ల జారీ చేశారు. అసెంబ్లీ ఒకటో గేట్ నుంచి మండలి చైర్మన్, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ లకు అనుమతిస్తారు. అసెంబ్లీ ఒకటో గేట్ నుంచి సీఎం, డిప్యూటీ సీఎంలకు మాత్రమే అనుమతి ఉంటుంది. అసెంబ్లీ గేట్ 2 నుంచి మంత్రులకు మాత్రమే అనుమతిస్తారు. అసెంబ్లీ గేట్ 4 నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే అనుమతి ఉంటుంది. మండలి చైర్మన్, స్పీకర్, సీఎం వచ్చి వెళ్లే కారిడార్ లో ఇతరులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నాలుగో గేట్ గన్ పాయింట్ మినహా భద్రతా సిబ్బందిని అనుమతించేది లేదని వెల్లడించారు. మంత్రులు, సభ్యుల పీఏలను అవసరం మేరకు మాత్రమే అనుమతిస్తారు.

శాసనసభా వ్యవహారాలతో సంబంధం లేని ప్రభుత్వ సిబ్బందికి అనుమతి లేదని స్పష్టం చేశారు. శాసనసభ, మండలిలోకి సభ్యులు ఎవరూ ఆయుధాలతో రాకూడదని స్పష్టం చేశారు. ఒకవేళ వచ్చినా ప్రాంగణంలో ఉన్న బెల్ ఆఫ్ ఆర్మ్ లో డిపాజిట్ చేయాలని సూచించారు.

వైసీపీ అధ్యక్షుడు జగన్ సభకు హాజరు కావడంపై ఉత్కంఠ నెలకొంది. సభకు రాకపోతే అనర్హత వేటు వేస్తామనే హెచ్చరికల నేపథ్యంలో గవర్నర్ ప్రసంగానికి జగన్ హాజరవుతారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు అసెంబ్లీలోకి సాధారణ ఎమ్మెల్యేలు ప్రవేశంపై ఉత్కంఠ నెలకొంది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 47వ మండలి సమావేశం, 16వ శాసనసభ మూడవ సమావేశ ఏర్పాట్లకు సంబంధించి ఆదివారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తాతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

గవర్నర్ గారి ప్రసంగం జరిగే రోజు ఉదయం 9.30 గంటలకు సభ్యులందరూ సభలో హాజరు కావాల్సి ఉంటుంది.

బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, అధికారుల వ్యక్తిగత సహాయకులకు (PA) పాసులు జారీ చేయరు. అందువల్ల వారికి ప్రవేశం ఉండదు. ముఖ్యమంత్రిని కలిసే సందర్శకులు, ప్రతినిధులు శాసనసభ ప్రాంగణంలో అనుమతించరు. ముఖ్యమంత్రి కార్యాలయంలోనే భేటీ కావాలి.

**20 రోజుల పాటు బడ్జెట్ సమావేశాలు...**

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు 20 రోజుల పాటు జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు బిఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ఆదివారం జరిగిన సమీక్షకు మండలి చైర్మన్ హాజరు కాలేదు. మండలి చైర్మన్ స్థానంలో వైసీపీ ఎమ్మెల్సీ కొయ్యే మోషేన్ రాజు ఉన్నారు. స్పీకర్, డిప్యూటీర్ స్పీకర్‌తో పాటు మండలి చైర్మన్ కూడా సాధారణంగా అసెంబ్లీ ఏర్పాట్లపై జరిగే సమీక్షకు హాజరవుతారు. ఆదివారం జరిగిన సమీక్షకు ఆయన హాజరు కాలేదు.

# నూతన మార్కెట్ కి త్వరలోనే పరిపాలన అనుమతులు మంజూరు

- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తాం
- ఆసియా ఖండంలోనే అధునాతన సమీకృత మార్కెట్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తాం
- ఆదివారం ఉదయం ప్రభుత్వ ఆదేశాలతో కోహెడలో నిర్మించబోయే నూతన మార్కెట్ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్రమోహన్ (ఐఏఎస్)
- అనంతరం బాటసింగారంలో కొనసాగుతున్న పండ్ల మార్కెట్ క్రయవిక్రయాలను పరిశీలించిన డైరెక్టర్ సురేంద్రమోహన్.. అనంతరం పాలకవర్గం సిబ్బందితో ప్రత్యేక భేటీ



**జయభేరి, కోహెడ :**

కోహెడ ప్రాంతంలో నిర్మించబోయే సమీకృత మార్కెట్ ను ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ నూతన డైరెక్టర్ గా నియమితులైన కే సురేంద్రమోహన్(ఐఏఎస్) గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి, పాలకవర్గం.. సంబంధిత అధికారులతో కలిసి అట్టి ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగింది. DPR ప్లాన్ ప్రకారం ఎక్కడ ఎలాంటి కట్టడాలు నిర్మించాలో అట్టి ప్రాంతాన్ని చూడడం జరిగింది. అనంతరం బాట సింగారంలో నడుస్తున్న పండ్ల మార్కెట్ ప్రాంతాన్ని పాలకవర్గం అధికారులతో కలిసి అక్కడ చేపడుతున్న క్రయవిక్రయాలను దగ్గరుండి పరిశీలించడం జరిగింది.. ఏయే ప్రాంతాల నుండి ఎలాంటి దిగుమతులు వస్తున్నాయో ఇక్కడ నుండి ఇతర ప్రాంతాలకు ఎలాంటి ఎగుమతులు జరుగుతున్నాయో స్వయంగా వర్తకుల ను అడిగి తెలుసుకోవడం జరిగింది.. అదేవిధంగా మార్కెట్లోకి వచ్చే రైతులను వినియోగదారులను కలుసుకొని వారు ఎదుర్కొనే సమస్యలను వినడం జరిగింది. అనంతరం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్ర మోహన్(ఐఏఎస్) మాట్లాడుతూ.. ఆసియా ఖండంలోని అత్యున్నత స్థాయి సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశం మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఉన్నదని.. త్వరలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో సమీక్ష సమావేశం నిర్వహించి కోహెడ మార్కెట్ కి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తామని.. కొద్దిరోజుల్లోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం కూడా జరిపిస్తామని తెలియజేశారు. కోహెడ మార్కెట్లో పండ్లు.. పాల ఉత్పత్తులు. .డ్రై ఫ్రూట్స్.. మాంసాహార ఉత్పత్తులు.. పూలు వంటి ఉత్పత్తులకు అవకాశం ఉందన్నారు..దాదాపు 200 ఎకరాలలో 2900 వందల కోట్లతో ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఇక్కడ మార్కెట్ కి విచ్చేసే రైతులకు గాని వినియోగదారులకు గాని ఉత్పత్తుల అమ్ముకునే వర్తకులకు గాని ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యున్నతస్థాయి సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఉత్పత్తులను నిల్వ ఉంచేందుకు అత్యున్నత స్థాయి కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రస్తుతం నడుస్తున్న బాటసింగారం తాత్కాలిక పండ్ల మార్కెట్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని దానిని అధిగమించేందుకు కోహెడ మార్కెట్ ని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు లక్ష్మణుడు, జాయింట్ డైరెక్టర్ మల్లేశం, జిల్లా మార్కెటింగ్ రిజిస్టర్ రియాజ్, కోహెడ మార్కెట్ కన్సల్టెంట్ ఉమా మహేశ్వర రావు, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, మార్కెట్ సెక్రటరీ ఎల్ శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, నరసింహ, జైపాల్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, గణేష్ నాయక్, వెంకటేశం గుప్తా, బ్రహీం తోపాటు సిబ్బంది హర్ష, రాజ్ కుమార్, శ్రీనివాస్, విజయ్, మురళి, నయీమ్, శ్రీశైలం, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.



## డీజిల్ పోసుకొని ఇద్దరు మృతి

**జయభేరి, కొండపాక, ఫిబ్రవరి 23 :**

నిప్పంటించుకుని ఇద్దరు సూసైడ్ చేసుకున్న దారుణ ఘటన సిద్దిపేట జిల్లాలో వెలుగుచూసింది.. డీజిల్ పోసుకొని నిప్పంటించుకుని ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో శనివారం రాత్రి జరిగింది. కుకునూరుపల్లి పోలీసులు తెలిపిన వివరాలు.. శనివారం రాత్రి హైదరాబాద్ వైపు నుంచి తిమ్మారెడ్డిపల్లి శివారుకు ఆటోలో వచ్చిన ఓ జంట వారి వెంట తెచ్చుకున్న డీజిల్ ఒంటిపై పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఘటన పై పోలీసులు వివరాలను సేకరిస్తున్నారు.



## ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



**జయభేరి, ఫిబ్రవరి 23:**

వ్యవసాయ పొలం వద్ద మందు చల్లడానికి వెళ్లిన ఓ వ్యక్తి విద్యుత్ షాక్ తో మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన మేడ్చల్ జిల్లా అనంతారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బుద్ధి వెంకటేష్ వ్యవసాయం పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారీ మాదిరిగా వ్యవసాయ పనులకు అని వెళ్లిన వెంకటేశం గంప ద్వారా చేనులో మందు చల్లుతుండగా ప్రమాదవశాత్తు గంప విద్యుత్ తీగలకు తగిలి ఒక్కసారిగా వెంకటేష్ కు షాక్ తగిలి కింద పడిపోయాడు. ఇది గమనించిన స్థానికులు వెంకటేష్ ను ఆర్ వీ ఏం ఆస్పత్రికి తరలించగా అప్పటికే అతను మరణించారని వైద్యులు వెల్లడించారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**జయభేరి, నకిరేకల్ :**




ప్రభుత్వ జూనియర్ కళాశాల నకిరేకల్ లో "Victims of Drug Abuse and the Eradication"program (మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమం) mandal legal service committee Nakrekal ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల్ లీగల్ సర్వీస్ చైర్మన్ కుమారి మంజుల సూర్యవార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ చామల మల్లారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటినుంచి క్రమశిక్షణతో చదివి ఎలాంటి దుష్ప్రభావాలకు లోను కాకుండా సమాజంలో మంచి పేరు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మండల్ సీనియర్ సివిల్ సర్వీస్ చైర్మన్ కుమారి మంజుల సూర్యవార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఎలాంటి వ్యసనాలకు, దురలవాట్లకు లోను కాకుండా ముఖ్యంగా గంజాయి, గుట్కా, సిగరెట్లు, మద్యానికి లోను కాకుండా క్రమశిక్షణతో చదివి మంచి పేరు తెచ్చుకోవాలని ఆరోగ్యానికి హాని కలిగించే ఏ దురలవాట్ల జోలికి పోవద్దని తెలియజేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ఎక్కడైనా గంజాయి గాని మాదకద్రవ్యాలు గాని విక్రయించినట్లయితే ఆ సమాచారాన్ని వెంటనే 100 నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శంబయ, అడ్వకేట్స్ బి. ప్రకాష్ రావు, వి. వెంకన్న, పి. పాపయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఆధ్యాపకులు మద్దెల శ్రీనివాస్ అధ్యాపక, అధ్యాపకేతరులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. యాదగిరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# 56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుంది

- గ్రాడ్యుయేట్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మద్దతుగా డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి విస్తృత ప్రచారం

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 23 :**



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆదివారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారంతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు మార్గం సుగగమవుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున పెద్ద ఎత్తున నోటిఫికేషన్లు వేయడంతో పాటు ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏడాదిలో 56వేల ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు నియామకాలు చేపడుతూ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించి పరిశ్రమల స్థాపనకు నడుం బిగించినట్లు వివరించారు.

కాగా పట్టణంలోని మహిళా భవనం వద్ద సూర్య నమస్కారాల బృందాన్ని, ప్రజ్ఞాపూర్ చెరువు కట్ట పైన, ఐఓసి గ్రౌండ్ వద్ద వాకర్లను కలిసి హౌసింగ్ బోర్డులో క్రీడా కారులతో కలిసి నరేందర్ రెడ్డిని ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు సుకెందర్ రెడ్డి, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, సమీర్, జంగం రమేష్ గౌడ్, శివ రెడ్డి, గాడిపల్లి శ్రీను, అజ్గర్, నేత నాగరాజు, దయాల యాదగిరి, అరుణ్, ప్రమోద్, సత్యం, శ్రావణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థించిన నూకల నరసింహారెడ్డి

**జయభేరి, దేవరకొండ :**



భారతీయ జనతా పార్టీ దేవరకొండ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా దేవరకొండ పట్టణానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఓటర్లను ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థించి పులి సరోత్తం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరడమైనది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమొని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, ఒబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండాల అంజయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, గంజి హరి, చండీశ్వర్, రెడ్డి శంకర్, కుంభం తిరుపతి గౌడ్ పున్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన కార్పొరేటర్ కళ్లెం

**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్ లోని హై కోర్ట్ కాలనీలో ఉన్నటువంటి శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవాలయ షష్ఠమ వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులతో కలసి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, ఆలయ కమిటి సభ్యులు వెంకటేశ్వర్ రావు, నాగరాజు, ప్రసాద్ రావు, సూర్య నారాయణ, ఉమా మహేశ్వర్, మురళి కృష్ణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి



**జయభేరి, మేడ్చల్ :**

మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటనపై మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం మేడ్చల్ మండలం డబిల్‌పూర్ గ్రామానికి చెందిన అఖిల్ (21), గండిమైసమ్మకు చెందిన మైనర్ బాలిక (17) కొంపల్లిలో ఒక కళాశాలలో చదువుతున్నారు. ఆ బాలికను ప్రేమ పేరుతో వెంట పడ్డాడు. మాయ మాటలతో మోసం చేసి, లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయాన్ని తెలుసుకున్న బాధితురాలి కుటుంబ సభ్యులు శనివారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

## మహంకాళీ బీరప్ప విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 23:**

ఆత్మకూరు గ్రామంలో శ్రీ మహంకాళి బీరప్ప నందీశ్వర సింహ వాహన పోతురాజు భోగన్న నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కన్నుల పండువగ నిర్వహిస్తున్న సందర్భంగా ముఖ్య అతిథిగా వరంగల్ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో వేద పండితుల మంత్రోత్సవముల మధ్య భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా శ్రీ మహంకాళి బీరప్ప విగ్రహప్రతిష్ఠ చేయడం శుభ పరిణామం అన్నారు. గ్రామంలో అమ్మవారికి నిత్య పూజలు నిర్వహించడం ద్వారా గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న కుడా ఛైర్మన్ ఇనుగాల



**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 23:**


ఆత్మకూరు గ్రామంలో శ్రీ మహంకాళి బీరప్ప నందీశ్వర సింహ వాహన పోతురాజు భోగన్న నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కన్నుల పండువగ నిర్వహిస్తున్న సందర్భంగా ముఖ్య అతిథిగా వరంగల్ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో వేద పండితుల మంత్రోత్సవముల మధ్య భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయం వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా శ్రీ మహంకాళి బీరప్ప విగ్రహప్రతిష్ఠ చేయడం శుభ పరిణామం అన్నారు. గ్రామంలో అమ్మవారికి నిత్య పూజలు నిర్వహించడం ద్వారా గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు.

## చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం



**జయభేరి, కొండ మల్లేపల్లి :**

కొండమల్లేపల్లి జన ప్రియ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కొండ మల్లేపల్లి ఆంధ్ర జ్యోతి పత్రిక విలేకరి శ్రీనివాస్ యాదవ్ చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

■ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రాజిరెడ్డి

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 23:**

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమాల్లో భాగంగా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పెండ్యాల కుమార స్వామి కుమారునీ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, సుఖ సంతోషాలతో జీవితం గడపాలని దీవించిన పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ మారవెల్లి రవీందర్ (బుజ్జన్న), మార్కెట్ డైరెక్టర్స్ దాసరి బిక్షపతి, నల్లెళ్ళ కుమారస్వామి, రంజాన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, శానం కుమార్ స్వామి, కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.


## చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 23 :**


చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75వ కార్యక్రమం లో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటి భారత్ నగర్ 19వ వార్డు కు చెందిన గుంటుకు వెంకటేష్ ,పద్మ వీరికి ఇద్దరు కుమారులు ,వెంకటేష్ 30 సంవత్సరాలు,ఆరోగ్యం క్షీనించి రెండు నెలల కింద చనిపోయాడు.. వారి నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసా గా సహాయం చేయలని చెలిమి ఫౌండేషన్ సభ్యులు గుంటుకు శ్రీనివాస్ ఫౌండేషన్ దృష్టికి తెలుపగా స్పందించిన వెంటనే చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రు 3500/నిత్యావసర సరుకులు, రు 11500/నగదును మొత్తంగా రు 15000 విలువ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలిపల్లి కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్, గుంటుకు శ్రీనివాస్,నాగపూరి రమేష్ ,పెద్దూరి శ్రీనివాస్,గంగిశెట్టి నర్సింలు ,జి.రమేష్ సేటు ,చిలివేరి ప్రదీప్,నాగపూరి బాబు,కానుగుల విఠల్, ఈ కార్యక్రమంలో పిట్ల నాగరాజు, మహిపాల్ రెడ్డి, గుళ్ళ రాజు, గుంటుకు లక్మణ్, రొడ్డ నవిన్ పాల్గొన్నారు.

## ఐసీఐసీఐ బ్యాంకులో ప్రమాదం.. ఫైల్స్, ఫర్నిచర్ దగ్ధం



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 23 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఐసీఐసీఐ బ్యాంక్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ విషయం తెలియగానే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అర్పివేశారు. బ్యాంకులోని ఫర్నిచర్, వోచర్లు, ఫైల్స్ పూర్తి స్థాయిలో దగ్ధం అయ్యాయి. బ్రాంచ్ సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల వెంకన్న



**జయభేరి, పరకాల ఫిబ్రవరి 23:**

హనుమకొండ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ హాల్ లో నాగులగాని హైమారాణి అంజయ్య పుత్రిక శివాని నవీన్ కుమార్ ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు జెండా రాజేష్, కౌడగాని రాంబాబు, శ్రీనివాస్, రామారావు, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్శ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**జయభేరి, భద్రాద్రి, ఫిబ్రవరి 23 :**

భద్రాద్రి టేకులపల్లి మండలం కారుకొండ రామవరంలో లక్ష్మీదేవి పల్లి మండలాధ్యక్షుడు బుచ్చిబాబు అధ్యక్షతన స్వర్శ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ఐదవ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్వర్శ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొనకంటి ఉపేందర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ వైద్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల పై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు.




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాడులను మరింత ఉధృతం చేశారని తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ వైద్యులను గుర్తిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అటవీ ప్రాంతాలలో పగలనక రాత్రి సమయాల్లో అత్యవసర వైద్యాన్ని అందించి ప్రజలకు సేవ చేస్తున్న గ్రామీణ వైద్యులను ప్రజలకు దూరం చేయటం సరికాదన్నారు. ఇప్పటికైనా దాడులను ఆపి వెంటనే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘాలను చర్చలకు పిలవాలని గ్రామీణ వైద్యులకు ట్రైనింగ్ ఇచ్చి తగిన గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఇవాళ పల్లె ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాలు ఉన్న గ్రామీణ వైద్యులకు ఇందిరమ్మఇళ్లను మంజూరు చేయాలని అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని గత 36 సంవత్సరాల నుంచి తెలంగాణలో గ్రామీణ వైద్యులకు గుర్తింపు కావాలని ఎన్నో ఉద్యమాలు చేస్తున్నప్పటికీ అధికారంలో ఉన్నటువంటి ఏ ప్రభుత్వం ఇప్పటివరకు గుర్తించలేదని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ వైద్యుల నిర్మూలించాలని కుట్రలు జరుగుతున్నాయని కుట్రలను ఎదుర్కొనేందుకు ఐక్య ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా గ్రామీణ వైద్య సంఘాలు అన్ని ఏకమై జేఏసీగా ఏర్పడి ఉద్యమాలు చేసి మన గుర్తింపు సాధించుకోవాలని గ్రామీణ వైద్యులు వైద్యం చేస్తున్న క్రమంలో పాముకాటుకు తేలుకాటుకు గురైన అకస్మాత్తుగా అనారోగ్యం పాలైన గ్రామీణ వైద్యుల కుటుంబానికి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం హెల్త్ బీమా కల్పించాలని కోరారు. గతంలోస్వర్గీయ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామీణ వైద్యులకు మేము అండగా ఉంటాం అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న సుమారుగా 1,26,000 గ్రామీణ వైద్యులను వెంటనే గుర్తించి తగిన శిక్షణ ఇచ్చి గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వాలని అప్పటి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు గ్రామీణ వైద్యులకు ట్రైనింగ్ కార్యక్రమం మొదలుపెట్టారు. 50% గ్రామీణ వైద్యులు ట్రైనింగ్ అయ్యారు శిక్షణ పూర్తి అయ్యే సమయానికి దురదృష్టవశాత్తు వారు ప్రమాదంలో మరణించడం వలన గ్రామీణ వైద్యుల శిక్షణ కార్యక్రమం అర్ధాంతరంగా నిలిచిపోయింది. అప్పటినుండి ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా గ్రామీణ వైద్యులను పట్టించుకునే నాధుడే లేకుండ పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మొదలుపెట్టిన గ్రామీణ వైద్యుల శిక్షణ కార్యక్రమాన్నిపునః ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో స్వర్శ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి సతీష్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు కొమరం రామారావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేప రాంబాబు, వివిధ మండలాల నుంచి వచ్చినటువంటి గ్రామీణ వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జయభేరి, దేవరకొండ :**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులతో కలిసి మహా కుంభాభిషేక సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొని, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వేద పండితుల ఆశీర్వచనం పొందిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. వానమామలై మఠం పీఠాధిపతులు రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పూజాది కార్యక్రమాల మధ్య ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించారు. అంగరంగ వైభవంగా సాగిన ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , శాసనసభ్యులు వేముల వీరేశం , కుంభం అనిల్ కుమార్ రెడ్డి , రాష్ట్ర డైరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.





## నేడు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన

■ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు

**జయభేరి, దేవరకొండ :**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్). నల్గొండ జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు నీల సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో Tuwjf నల్గొండ జిల్లా జర్నలిస్టులంతా పాల్గొని విజయవంతం చేయగలరని మనవి. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్ సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదనీ, దీని వల్ల జర్నలిస్టులు నష్టపోతున్నారని వారు కొనియాడారు.

## ఘనంగా జరిగిన మల్లిఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**జయభేరి, ఫిబ్రవరి 23:**

తూంకుంట మున్సిపల్ పరిధిలో గల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇక ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేద మంత్రోచ్చారణ ల మధ్య జరిగిన ఈ కళ్యాణ వేడుకలకు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరయ్యారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే మల్లారెడ్డి కి ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను తిలకించడానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి శామీర్ పేట్ మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ పన్నాల వాణి వీరారెడ్డి, మాజీ కౌన్సిలర్ పూజ భరత్ సింగ్, మాజీ కౌన్సిలర్ నర్సింగ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ సురేష్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## భాజపాలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం

■ సన్మానం చేస్తున్న గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 23 :**

భాజపా పార్టీ లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తుందని గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ కుమార్ గౌడ్ తెలిపారు.బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బైరి శంకర్ ముదిరాజ్ ను గజ్వేల్ భాజపా నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ఒక బీసీ సామాజిక వర్గానికి అవకాశం కల్పించినందుకు రాష్ట్ర పార్టీకి, పార్టీ పెద్దలు ఎంపీ రఘునందన్ రావు, పార్టీ ముఖ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆనగారిన వర్గాలను అక్కున చేర్చుకునే పార్టీ ఏదైనా ఉందంటే ఈ దేశంలో బిజెపి పార్టీ ఒకటే అని కొనియాడారు.ఈ నిర్ణయంతో సిద్దిపేట జిల్లాలో పార్టీ ఇంకింత బలపడుతుందని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలను కైవసం చేసుకుంటామని ఆశాభవం వ్యక్తం చేశారు.



## నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం



**జయభేరి, దేవరకొండ :**

పడమటి పల్లిలో శ్రీ శ్రీ శ్రి భవానీ రామలింగేశ్వర స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు జగదీశ్వర్ రెడ్డి, BRS రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్. దేవరకొండ మండలం లోని పడమటి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో లో కొలువైన శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి, BRS రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద పండితులు ఆశీర్వవచనములు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, BRS రాష్ట్ర నాయకులు పల్ల ప్రవీణ్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ ఛైర్మెన్ గోబోని వెంకట్ నారాయణ, మండల అద్యక్షులు TVNరెడ్డి, మస్న శివకుమార్, పెద్ద అడిశర్ల పల్లి మండల అధ్యక్షులు వల్లపు రెడ్డి, పల్లా లోహిత్ రెడ్డి, మాజీ సర్పంచ్ దస్రు నాయక్, సురేందర్ రెడ్డి, పల్లా శ్రీకాంత్ రెడ్డి, నాగార్జున రెడ్డి, పల్లా రామ్ రెడ్డి, కొమ్ము రామస్వామి మాజీ ఎంపీటీసీ, కేతావత్ హరిలాల్ నాయక్, జైపాల్ నాయక్, నేనావత్ నాగార్జు నాయక్, పల్లె అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## అబద్ధమేవ జయతే

మాస్టర్ వికాస్, విజయ్‌కృష్ణ, మాస్టర్ భాను, అరుణ్, మయనద్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'అబద్ధమేవ జయతే'. కె.కార్తికేయన్ సంతోష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పర్పుల్ ఫిల్మ్ ఫ్యాక్టరీ సంస్థ నిర్మించింది. ఇటీవల జరిగిన సమావేశంలో ఈ చిత్ర టైటిల్‌ను యువ హీరో కార్తికేయ, ఫస్ట్ లుక్‌ను హీరో సుధీర్‌బాబు విడుదల చేశారు. ఈ సినిమాలో స్త్రీల గర్భాధారణ, ప్రసవ సమయంలో ఎదుర్కొనే సమస్యలను చర్చించామని, 'అబద్ధాలు ఆడితే ఆడపిల్లలు పుడతారు' అనే సామెత ఆధారంగా కాస్త హాస్యం జోడించి ఈ చిత్రాన్ని రూపొందించామని మేకర్స్ తెలిపారు.

## కేజ్రీవాల్ సమక్షంలో..



పంజాబీ నటి సోనియా మాన్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో చేరింది. కీర్తి కిసాన్ యూనియన్ నేత బల్దేవ్ సింగ్ కుమార్తె అయిన ఆమె ఆదివారం ఆమ్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం స్వీకరించింది. ఆప్ పంజాబ్ విభాగం ఈ విషయాన్ని ఎక్స్‌లో పేర్కొంది. 'కీర్తి కిసాన్ యూనియన్ నాయకుడు ఎస్ బల్దేవ్ సింగ్ కుమార్తె, పంజాబీ నటి సోనియా మాన్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఆప్‌లో చేరారు. ఆమ్ ఆద్మీ పార్టీ కుటుంబంలోకి ఆమెకు స్వాగతం' అని పోస్ట్ చేసింది. కాగా, పంజాబీతోపాటు, హిందీ, మరాఠీ, మలయాళం, తెలుగుతో సహా పలు భాషా చిత్రాల్లో సోనియా మాన్ నటించింది. ఆమె తొలి చిత్రం 'హైడ్ అండ్ సీక్'. 2014లో 'కహైన్ హై మేరా ప్యార్' సినిమాతో హిందీలో తెరంగ్రేటం చేసింది. 2020లో హ్యాపీ హార్డీ, హీర్ చిత్రాల్లో నటించింది. మరోవైపు 2018లో హత్యకు గురైన పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలాతో సహా ప్రసిద్ధ సింగర్స్‌తో కలిసి సోనియా మాన్ పని చేసింది. కిసాన్ యూనియన్ నేత అయిన ఆమె తండ్రి బల్దేవ్ సింగ్‌ను 1980లో ఖలిస్తానీ ఉగ్రవాదులు కాల్చి చంపారు.



## దగ్గరుండి బిర్యానీ తినిపిస్తారు..

'కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్దం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంత పెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.



## ఆ విషయంలో బాధగానే ఉంది

'తాప్సీ పెద్ద కాపీ మాస్టర్.. తన సోదరి కంగనా రనౌత్‌ని ఇమిటేట్ చేస్తూ నటిస్తుంది.' అని కంగనా సోదరి రంగోలి గతంలో మీడియా ముందు వ్యాఖ్యానించి పెద్ద దుమారం రేపింది. ఆ వ్యాఖ్యలపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పందించింది తప్సీ. 'ఆమెను అదేవిధంగా అనుకోనివ్వండి. నాకేం ఇబ్బంది లేదు. కంగనా ఎంతో టాలెంట్ కలిగిన నటి. ఆమెను కాపీ కొట్టానంటే సంతోషంగా స్వీకరిస్తా. ఒక వ్యక్తి ఎదుగుదలను, వ్యక్తిత్వాన్ని మాటలే నిర్ణయిస్తాయి. నేనైతే నాలా స్వశక్తితో ఎలాంటి నేపథ్యం లేకుండా ఎదిగిన అమ్మాయిని ఈ విధంగా విమర్శించను. కంగనాను కాపీ కొడుతున్నాను అన్నందుకు బాధలేదు కానీ.. కంగనాకు ఇచ్చినంత పారితోషికం నాకు రావడంలేదు. ఆ విషయంలో మాత్రం కాస్త బాధగా ఉంది.' అంటూ అందంగా నవ్వేసింది తాప్సీ.



## రాక్షసశక్తితో నాగసాధువు పోరాటం

సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్' సినిమాకు సీక్వెల్‌గా, తమన్నా భాటియా ప్రధాన పాత్రలో 'ఓదెల 2' రూపొందుతున్న విషయం తెలిసిందే. ఇందులో తమన్నా నాగసాధువుగా మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్ర పోషిస్తున్నది. సంపత్‌నంది రచనా, దర్శకత్వ పర్యవేక్షణలో అశోక్ తేజా దర్శకత్వంలో డి.మధు నిర్మిస్తున్న ఈ చిత్రం టీజర్‌ని శనివారం ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో, త్రివేణి సంగమం వద్ద నాగ సాధువుల సమక్షంలో ఆవిష్కరించారు. ఓ రాక్షస శక్తి తిరిగి రావడం నుంచి కథ మొదలవుతుందని, దాని మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని ప్రపంచాన్ని కల్లోలం చేయడానికి నిశ్చయించుకున్న ఆ రాక్షస శక్తిని తమన్నా భాటియా పోషించిన నాగసాధు పాత్ర ఎదుర్కొంటుందని మేకర్స్ తెలిపారు. అన్ని విధాలుగా ఈ సినిమా నెక్స్ట్ లెవల్లో ఉంటుందని, తమన్నా పాత్ర హైలైట్‌గా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. మహాకుంభమేళా మాదిరిగా 'ఓదెల 2' లాంటి సినిమా చేసే అవకాశం కూడా జీవితానికి ఒకసారే వస్తుందని, సాంకేతికంగా ఈ సినిమా ఓ అద్భుతమని తమన్నా చెప్పారు. కథని నమ్మి చేస్తున్న సినిమా ఇదని, ఇందులోని విజువల్స్ ఆడియన్స్‌ని రోమాంచితం చేస్తాయని, 'అమ్మోరు' చూసి సౌందర్యనీ, 'అరుంధతి'ని చూసి అనుష్కను ఎంతలా ఆరాధించామో.. ఈ సినిమా తర్వాత తమన్నాను అంత ఆరాధిస్తారని, మాంసాహారానికి దూరంగా ఉంటూ, కఠోరమైన నియమనిష్టలతో తమన్నా ఈ పాత్ర చేశారని సంపత్ నంది తెలిపారు. ఇంకా చిత్ర యూనిట్ మొత్తం మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్ ఎస్., సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com